క్లుప్తంగా

కవితకు డాక్టరేట్



కేయూ క్యాంపస్ : కాకతీయ యూనివర్సిటీలోని కెమిస్ట్రీ విభాగం పరిశోధకురాలు ఎస్.కవితకు యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రకటించింది. సింథసిస్ యాంటీ మైక్రోబియల్ అండ్ కంప్యూటేషనల్ స్టడీస్ ఆఫ్ షిఫ్‌బేస్‌మెటల్ కాంప్లెక్సెస్ అనే అంశంపై సమర్పించిన పరిశోధనా త్మక సిద్ధాంత గ్రంధానికి కవితకు డాక్టరేట్‌ను ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ కె.రాజేందర్ తెలిపారు. ఆ విభాగం ప్రొఫెసర్ టి.సవితాజ్యోత్స్న పర్యవేక్షణలో కవిత తన పీహెచ్‌డీ పూర్తి చేసింది.

శివకుమార్ సేవలు అభినందనీయం



హన్మకొండ అర్బన్: గత మూడేళ్లుగా 108, 102, 1962 ఎఫ్‌హెచ్‌ఎస్ ప్రోగ్రాం మేనేజర్‌గా శివకుమార్ ఎనలేని సేవలు అందించి, ఉద్యోగులు, సిబ్బందిని ఏకతాటిపై నడిపిస్తూ విజయాలు అందించడం ఎంతో అభినందనీయమని 108 సర్వీస్ ఉద్యోగులు, సిబ్బంది కొనియాడారు. హనుమకొండ కలెక్టరేట్ ఆవరణలో జిల్లా 108 ఉద్యోగులు, సిబ్బంది ఆధ్వర్యంలో బదిలీపై వెళ్తున్న ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్‌కు వీడ్కోలు, నూతన ప్రోగ్రాం మేనేజర్ లక్ష్మణ్ మరిజకు స్వాగత కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో 108 సిబ్బంది బాలాజీ, చైతన్య, దేవేందర్, విద్యాసాగర్, వేణు, స్వాతి, సుధ, సురేందర్, అశోక్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నారాయణకు సన్మానం



కేయూ క్యాంపస్: ములుగు జిల్లా కేంద్రంలో సమ్మక్క సారక్క సెంట్రల్ యూనివర్సిటీ లోగో రూపొందించే కమిటీలో సభ్యుడిగా నియమితులైన కాకతీయ యూనివర్సిటీ జువాలజీ విభాగం ప్రొఫెసర్ ఈసం నారాయణను కేయూ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం బాధ్యులు బయో టెక్నాలజీ విభాగంలో శుక్రవారం సన్మానించారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రటరీ డాక్టర్ పుల్లా శ్రీనివాస్, సంఘం బాధ్యులు దయాకర్, కిరణ్‌కుమార్, మొగిలి, ప్రకాశ్, ప్రతాప్, డాక్టర్ ఎఫ్రిమ్‌రాజ్, డాక్టర్ శాస్త్రి పాల్గొన్నారు.

చలపతిరావుకు..

వరంగల్‌కు చెందిన హనుమకొండ జిల్లా డీఈఓ కార్యాలయంలో ఏసీజీఈగా పనిచేసి హైదరాబాద్‌లో ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకుల కార్యాలయంలో సహాయ కమిషనర్, కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించి ఇటీవలనే ఉద్యోగ విరమణ పొందిన దున్నాల చలపతిరావును శుక్రవారం డీఈఓ కార్యాలయంలో ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. దుశ్శాలువా కప్పి సన్మానించి పూలబొకేను అందజేశారు. డీఈఓ కార్యాలయం ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ ఎ మధుసూదన్, టీఎన్‌జీవో విద్యాశాఖ విభాగం హనుమకొండ సెక్రటరీ రాజేశ్వర్, సూపరింటెండెంట్ శైలజ, ఉద్యోగులు పాల్గొన్నారు.

నాంచారమ్మ జాతరకు కవితకు ఆహ్వానం



వరంగల్: ములుగు జిల్లా వెంకటాపురం మండలం రామాంజపురంలో జరగనున్న నాంచారమ్మ రావాలని తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేతిరి రాజశేఖర్ కోరారు. ఈమేరకు హైదరాబాద్‌లో తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను శుక్రవారం కలిసి ఆహ్వాన పత్రికను అందించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రవికుమార్, నాగులు, శ్రీరాం, ఆనంద్, ఓని సదానందం, ఎం.రమేష్, భిక్షపతి, భాస్కర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అధిక ఫీజులను నియంత్రించాలి



కేయూ క్యాంపస్: జిల్లా కేంద్రంలో పలు ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు నియమ నిబంధనలు పాటించడం లేదని, ఈక్రమంలో అధిక ఫీజులను నియంత్రించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ డిమాండ్ చేశారు. కాకతీయ యూనివర్సిటీలోని గెస్ట్‌హౌస్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పలు ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లు, కళాశాలల యజమానులు వేసవిలో కూడా తరగతులు నిర్వహిస్తున్నారని విమర్శించారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు మల్లేష్, పవన్, అజయ్, భరత్, సాయికుమార్ పాల్గొన్నారు.

ఆదమరిస్తే అంతే..

- రహదారిపై గుంత.. పొంచి ఉన్న ప్రమాదం
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



రిజిస్ట్రేషన్ కార్యాలయం ఎదుట ప్రమాదకరంగా ఉన్న గుంత

కాజీపేట అర్బన్ : కాజీపేట వంద ఫీట్ల రోడ్డులోని వరంగల్ ఆర్వో రిజిస్ట్రేషన్ కార్యాలయానికి రిజిస్ట్రేషన్ నిమిత్తం వచ్చే భూక్రయవిక్రయదారులు జరభద్రం అన్న చందంగా మారిపోయింది. రిజిస్ట్రేషన్ కార్యాలయం ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంత ప్రమాదకరంగా మారి నిత్యం ప్రమాదాలకు నెలవుగా నిలుస్తుంది. రిజిస్ట్రేషన్ కార్యాలయం ప్రధాన గేట్ వద్ద సైడ్‌డ్రెయిన్‌కు అనుసంధానంగా ఏర్పాటు చేసిన సిమెంట్ పైప్‌పై పగుళ్లు ఏర్పడి గుంతలా మారిపోయింది.

పలువురికి గాయాలు

ఇటీవల రిజిస్ట్రేషన్ కార్యాలయానికి ఓ వృద్ధుడిని ఆటోలో తీసుకుని వస్తుండగా గుంతలో ఆటో పడిపోయి ఇబ్బందికి గురి చేసింది. అదే విధంగా కార్యాలయానికి టూ వీలర్‌పై వస్తున్న దంపతులు గుంతను గమనించకపోవడంతో టూవీలర్ గుంతలో పడిపోయి గాయాలపాలయ్యారు. గుంతను గమనించక ఆదమరిస్తే అంతే అన్నట్లుగా ప్రతి రోజు ప్రమాదాలకు కేరాఫ్‌గా నిలుస్తున్న గుంతను పూడ్చడమా లేదా మరో సిమెంట్‌పైప్‌ను ఏర్పాటు చేయకుండా అధికారులు అలసత్వం వహిస్తున్నారని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వక్ఫ్‌బోర్డు చట్టసవరణకు వ్యతిరేకంగా పోరాడాలి

- ఏఐఎంపీఎల్‌బీ తెలుగు రాష్ట్రాల బాధ్యుడు మహ్మద్ ఉమర్ ఆబెదీన్



సమావేశంలో మాట్లాడుతున్న ఉమర్ ఆబెదీన్

న్యూశాయంపేట : రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని, కేంద్రం తీసుకొచ్చిన వక్ఫ్‌బోర్డు చట్ట సవరణకు వ్యతిరేకంగా పోరాడాలని ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు (ఏఐఎంపీఎల్‌బీ) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల బాధ్యుడు మహ్మద్ ఉమర్ ఆబెదీన్ పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం హనుమకొండలోని ఓ ఫంక్షన్ హాల్‌లో వరంగల్ జిల్లా బాధ్యుడు మౌలానా ఫసియొద్దీన్ ఖాస్మీ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. వరంగల్ ఇస్లామియా కళాశాల మైదానంలో వక్ఫ్ చట్ట సవరణకు వ్యతిరేకంగా ఆల్‌ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు ఈనెల 18న ఆదివారం సాయంత్రం 6 గంటలకు జరిగే బహిరంగ సభ ఏర్పాట్ల కోసం సన్నాహక సమావేశంలో ఉమర్ ఆబెదీన్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలు ఐకమత్యంతో ముందుకు సాగి దేశవ్యాప్తంగా జరుగుతున్న దాడులను ఎదుర్కోవాలని కోరారు. సన్నాహక సమావేశంలో అబ్దుల్ జలీల్‌ఖాన్, అబ్దుల్ సత్తార్, అబ్దుల్ మాజీద్, అబ్దుల్ సుభాన్, సయ్యద్ మసూద్, అబ్దుల్ ఖుద్దూస్, సుభానుద్దీన్, ముఫ్తీ మీనాజ్, అతీఖుర్‌రహమాన్, ఖలీల్, తదిరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య విలువలు కాపాడుకోవాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి రంగయ్య



సమావేశంలో మాట్లాడుతున్న రంగయ్య

ఖిలా వరంగల్: ప్రజాస్వామ్య విలువలు కాపాడుకోవాలని, కులాలు, మతాల మధ్య ఉన్మాదాలను సృష్టించే వారిని అడ్డుకోవాలని సీపీఎం వరంగల్ జిల్లా కార్యదర్శి సీహెచ్. రంగయ్య అన్నారు. వరంగల్ ఉర్సుగుట్ట పార్టీ జిల్లా కార్యాలయంలోని రామసురేందర్ భవనంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచాన్ని జయించాలనే దుర్బుద్ధితో హిట్లర్ ఫాసిస్టు విధానాన్ని అవలంభించాడని అన్నారు. భవిష్యత్‌లో నయా ఫాసిజాన్ని ఎదుర్కోవడానికి జరగనున్న ఆందోళన పోరాటాల్లో అందరూ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు దాసు దర్గయ్య, యార ప్రశాంత్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సమ్మె వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



హసన్‌పర్తి: ఈనెల 20వ తేదీన నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సమ్మె వాల్‌పోస్టర్లను హసన్‌పర్తి మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి పుల్లా అశోక్ మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ సర్కార్ కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు జనగాని శ్రీనివాస్, భిక్షపతి, నాగరాజు, కనకస్వామి, ప్రదీప్, శ్రీవాణి, సర్జోన, రమ, శ్రీకాంత్, రమేష్ పాల్గొన్నారు.

భారత సైన్యానికి సంపూర్ణ మద్దతు

- దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఉమ్మడి జిల్లా సహాయ కమిషనర్ సునీత



ప్రత్యేక పూజలు చేస్తున్న సునీత, గంగు ఉపేంద్ర శర్మ

హన్మకొండ కల్చరల్: ఆపరేషన్ సిందూర్‌లో పోరాడుతున్న భారత సైనికులకు భారతీయులందరు మద్దతు తెలుపుతూ, దేశభక్తిని మరోసారి ప్రపంచానికి చాటుదామని దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఉమ్మడి వరంగల్ జిల్లా సహాయ కమిషనర్ రాముల సునీత సూచించారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ రాష్ట్ర కమిషనర్ వెంకట్‌రావు ఆదేశాలు, రాష్ట్ర దేవాదాయ శాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ మల్లెల రామకృష్ణారావు సూచనల మేరకు వరంగల్ వేయి స్తంభాల దేవాలయంలో కార్యనిర్వాహణాధికారి అనిల్‌కుమార్, ఆలయ ప్రధాన అర్చకుడు గంగు ఉపేందర్ శర్మ ఆధ్వర్యంలో భారత ఆర్మీ, ఎయిర్ ఫోర్స్ సైనికుల సంక్షేమాన్ని కాంక్షిస్తూ రుద్రేశ్వరస్వామి, పంచముఖ అంజనేయ స్వామికి శుక్రవారం ప్రత్యేక అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ అర్చక సమాఖ్య నగర శాఖ అధ్యక్షుడు తనుగుల అనిల్‌కుమార్, వేద పండితులు గంగు మణికంత శర్మ అవధాని, ప్రణవ్, శ్రవణ్‌కుమార్, సిబ్బంది శ్రవణ్‌కుమార్, సుధాకర్‌రావు, రజిత, పాల్గొన్నారు.

అందాల పోటీలను రద్దు చేయాలి

- ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి రత్నమాల



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న రత్నమాల

ఖిలా వరంగల్ : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే అందాల పోటీలను వెంటనే రద్దు చేయాలని ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి నలిగంటి రత్నమాల డిమాండ్ చేశారు. శుక్రవారం శివనగర్ ఏసీరెడ్డినగర్‌లోని రఘునాథ్ భవనంలో అందాల పోటీలను వ్యతిరేకిస్తూ రూపొందించిన కరపత్రాన్ని ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. 72వ మిస్ వరల్డ్ పోటీలు, అందాల పోటీలు వద్దని, మహిళలకు ఉపాధి అవకాశాలు చూపించాలని, ఈ పోటీలు రాష్ట్ర ఖ్యాతిని మరింతగా పెంచుతుందని విదేశాల్లో రాష్ట్రఖ్యాతిని చాటుతుందని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పుకుంటున్నారని ఆరోపించారు. అందాల పోటీలు మహిళల ఆత్మ గౌరవాన్ని దిగజార్చుతాయని, మహిళల అంగాంగ ప్రదర్శన చేయడం విలువలను దిగజార్చడమేనని అన్నారు. కార్యక్రమంలో స్వప్న, ఫరీదా, శారద, మంజుల, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ భక్తులకు అన్నదానం

వరంగల్ : వరంగల్ కాశీబుగ్గలో ప్రసిద్ధిగాంచిన రంగనాయక స్వామి దేవాలయంలో శుక్రవారం హనుమాన్ భక్తులకు అన్నదాత వెల్దండి ఓంకార్ అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో దేవాలయ మాజీ అధ్యక్షుడు వంగరి రవి, చిలుపూరు సురేష్, సుల్తానా సమ్మక్క, మంచాల సృజన, కూరపాటి రోజా, కుడికాల కోటేశ్వర్, గడ్డం భాస్కర్, దయానంద్, రవికుమార్, మల్లేశం, వేణు పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి



మహాసభ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

వరంగల్: ఏనుమాముల మార్కెట్ ఆవరణలోని గోదాంల వద్ద ఈనెల 11వ తేదీన జరగనున్న తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లయీస్ హమాలీ వర్కర్స్ యూనియన్ వరంగల్ జిల్లా 3వ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్, సివిల్ సప్లయీస్ హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గుంపల్లి మునీశ్వర్ పిలుపునిచ్చారు. ఈమేరకు గోదాంల వద్ద మహాసభ కరపత్రాలను శుక్రవారం ఆవిష్కరించారు. కార్మికులను సంఘటిత పరిచి సంఘాన్ని ఏర్పాటు చేసి, అనేక సమరశీల పోరాటాలు నిర్వహించి హక్కులను సాధించుకున్నట్లు గుర్తుచేశారు. రాంబాబు, చంద్రమౌళి, రాజు, లింగమూర్తి, కుమార్ రాజు, అనీల్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు అర్హులకు అందాలి

- బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే



మాట్లాడుతున్న కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్ అర్బన్ : ప్రభుత్వ పథకాలు క్షేత్ర స్థాయిలో అర్హులను గుర్తించి ఫలాలు అందేవిధంగా చూడాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. శుక్రవారం డిప్యూటీ కమిషనర్‌లతో రేషన్ కార్డ్ విచారణ, ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాస్ పథకం దరఖాస్తుల పురోగతిపై సమీక్ష నిర్వహించి సమర్థవంతంగా నిర్వహించేందుకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో భాగంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితాను కలెక్టర్ల లాగిన్‌లోకి పంపించాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు ప్రసున్నారాణి, రవీందర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ : టీజీ ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఈ నెల 10న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని డివిజన్ డీఈ జి.సాంబరెడ్డి తెలిపారు. నక్కలగుట్ట సబ్‌స్టేషన్ ప్రాంతంలో ఉదయం 8 నుంచి 9 గంటల వరకు, యాదవనగర్ సబ్‌స్టేషన్ ప్రాంతంలో ఉదయం 8 నుంచి 10 గంటల వరకు, గోపాల్‌పూర్, మడికొండ, రాంపూర్ సబ్ స్టేషన్ ప్రాంతంలో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు, కడిపికొండ సబ్‌స్టేషన్ ప్రాంతంలో సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో వివరించారు. భద్రకాళి దేవాలయం, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, రంగంపేట, ఎంజీఎం హాస్పిటల్ కూడలి ప్రాంతంలో ఉదయం 7 నుంచి 9 గంటల వరకు, ఎన్జీవోస్ కాలనీ రోడ్డులోని శ్రీనగర్ కాలనీలో ఉదయం 8 నుంచి 9.30 వరకు, నిట్ సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ కోత విధించనున్నట్లు తెలి పారు. టీజీ ఎన్పీడీసీఎల్ వరంగల్ టౌన్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనుందని ఆ డివిజన్ డీఈ ఎస్.మల్లికార్జున్ తెలిపారు. కరీమాబాద్, ఏనుమాముల, దేశాయిపేట, రంగశాయిపేట, కుమ్మరివాడ, ప్రభుత్వ హాస్పిటల్, సొసైటీ కాలనీ, వివేకానంద కాలనీ, కాశిబుగ్గ, సాయి గణేష్ కాలనీ, 100 ఫీట్ల రోడ్, సాయి బాబా టెంపుల్, ఎస్ఆర్ నగర్ డబుల్ బెడ్‌రూం, తిమ్మాపూర్, అల్లీపురం, తూర్పు కోట, పశ్చిమ కోట ప్రాంతంలో ఉదయం 8 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

హసనపర్తి: ఎల్లాపురం, నాగారం సబ్‌స్టేషన్ల పరిధిలోని పలు గ్రామాల్లో శనివారం ఉదయం 8నుంచి ఉదయం 9.30గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ శిరీష్ తెలిపారు. విద్యుత్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని పేర్కొన్నారు. ఈ క్రమంలో వినియోగదారులు సహకరించాలని కోరారు.

సమ్మెను జయప్రదం చేయాలి



రామన్నపేట: కార్మికుల హక్కులను కాలరాసేలా కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కార్మికుల హక్కులకు ఈనెల 20న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ వరంగల్ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి పిలుపునిచ్చారు. ఈమేరకు ఎంజీఎం సెంటర్‌లో ఆటో కార్మికుల ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె వాల్‌పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవాణా రంగాన్ని కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేయడం కోసం బీజేపీ ప్రభుత్వం యత్నిస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో సాగర్ ఆటో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మహబూబ్ పాషా, ఎండి.అంజత్, సుమంత్ శ్రీనివాస్, యాకుబ్ పాషా, కనక స్వామి, దేవేందర్, జానీ, ఎండి.హఫీ ఎడ్, దస్తగీర్ ఇమ్రాన్, వెంకట్ నారాయణ, యాదవ్ వహీద్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం అభినందనీయం



ఎంజీఎం: భారత్ – పాక్ యుద్ధం నేపథ్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ కిశోర్ అన్నారు. అంతర్జాతీయ నర్సుల వారోత్సవాల్లో భాగంగా తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సూపరింటెండెంట్ కిశోర్, డిప్యూటీ సివిల్ సర్జన్, ఆర్ఎంఓ డాక్టర్ శశికుమారి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్, చీఫ్ నర్సింగ్ ఆఫీసర్ దయాశీల, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ టి.సునీత, తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.సుజీవన్, తదితరులు పాల్గొన్నారు.

అనుమతుల్లేని విద్యాసంస్థలపై చర్య తీసుకోవాలి



కేయూ క్యాంపస్: అనుమతి లేకుండా నగరంలో నడుస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏబీఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మంద నరేష్ డిమాండ్ చేశారు. కాకతీయ యూనివర్సిటీలోని లైబ్రరీ వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పుట్టగొడుగుల్లాగా పుట్టుకొస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలను కట్టడి చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. అధిక ఫీజులను నియంత్రించాలని సూచించారు. సమావేశంలో ఏబీఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్, కేయూ అధ్యక్షుడు నరేందర్, బాధ్యులు భరత్, రమేష్, భద్రన్న, సాయికిరణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో షష్టిపూర్తి వేడుకలు



విద్యారణ్యపురి : అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్, కాకతీయ యూనివర్సిటీ పాలకమండలి సభ్యురాలు డాక్టర్ అనితారెడ్డి, కె.రాంరెడ్డి దంపతుల షష్టిపూర్తి వేడుకలను కేయూ సమీపంలోని లార్డ్ వృద్ధాశ్రమంలో శుక్రవారం వృద్ధుల మధ్య నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అన్నదానం చేపట్టారు. పండ్లు, బియ్యం కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అనితారెడ్డి రాంరెడ్డిలు మాట్లాడుతూ విశేషమైన షష్టిపూర్తి వేడుకలను వృద్ధాశ్రమంలో వృద్ధుల మధ్య జరుపుకొని వారి ఆశీస్సులు తీసుకున్నామన్నారు. పార్టీల పేరిట డబ్బులు వృథా చేసేకంటే సేవాదృక్పథంతో ఇలా నిర్వహించుకోవటం ఎంతో సంతృప్తిని ఇస్తుందన్నారు. నాగరాని నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

స్విమ్మింగ్ పూల్ ప్రారంభం

ఖిలావరంగల్: మధ్యకోట వాకింగ్ మైదానం సమీపంలోని ఏర్పాటు చేసిన స్విమ్మింగ్ పూ ల్‌ను కార్పొరేటర్లు వేల్పుగుండ సువర్ణ, బైరబోయిన ఉమ గురువారం ప్రారంభించి మా ట్లాడారు. పిల్లలు స్విమ్మింగ్ పూల్‌ను సద్వి నియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో దామోదర్, నవీన్‌రాజు, అమర్‌నాథ్, భరత్, జనార్దన్, వేణుగోపాల్, శ్రీనివాస్, రాజేష్, చందర్, కార్తీక్ పాల్గొన్నారు.

కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి

హన్మకొండ : కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు 59వ డివిజన్ కార్పొరేటర్ గుజ్జుల వసంత అన్నారు. శుక్రవారం హనుమకొండలోని భవానీనగర్, వికాస్ నగర్‌లో పర్యటించారు. కాలనీవాసులతో సమస్యలపై చర్చించారు. ప్రధానంగా వర్షాకాలంలో వరద ముంపునకు గురికాకుండా ఉండేందుకు తీసుకో వాల్సిన జాగ్రత్తలు, నివారణ చర్యలపై కాలనీవాసులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరద సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా నివారణ చర్యలు చేపట్టేందుకు కృషి చేస్తానన్నారు. కాలనీ వాసులు పాల్గొన్నారు.

'సాక్షి' ఎడిటర్ పై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలి

నయీంనగర్: సాక్షి దినపత్రిక ఎడిటర్ ఆర్.ధనుంజయరెడ్డిపై టీడీపీ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలని గోర్ సభ జాతీయ అధ్యక్షుడు జై సింగ్ రాథోడ్ డిమాండ్ చేశారు. ఆర్.ధనుంజయ రెడ్డి ఇంట్లో పోలీసులు అక్రమంగా చొరబడి ఇంటిని సోదా చేయడం, ఇంట్లో వారిని భయభ్రాంతులకు గురిచేయడం సరికాదన్నారు. సమాజంలో మీడియా రంగానికి విశిష్ట స్థానం ఉందని ఒక ఎడిటర్ ఇంటిపై దాడి చేయడం ఎలా సమర్థనీయమో ఏపీ ప్రభుత్వం సమాజానికి జవాబు చెప్పాలన్నారు. సాక్షి మీడియాపై ప్రభుత్వం దురభిప్రాయంతో కక్షపూరితంగా వ్యవహరించడం సరికాదన్నారు. ఈ కక్షపూరిత విధానాన్ని గోర్ సభ జాతీయ కమిటీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు ఇలాంటి చర్యలను ప్రశ్నించాలన్నారు.

స్కూల్ పిల్లలతో వీబీఎస్ ర్యాలీ



వరంగల్ : వేసవిని పురస్కరించుకుని పిల్లల కు దేవుని ప్రార్థనలు, సందేశాల కోసం సమ్మర్ క్లాస్‌లను సండేస్ స్కూల్ విద్యార్థులకు వరంగల్ లక్ష్మీపురంలోని బేతస్థ బాప్టిస్ట్ చర్చిలో నిర్వహించినట్లు స్థానిక సంఘ కాపరి డాక్టర్ పి.కరుణ్ శ్రవణ్ తెలిపారు. క్లాస్‌ల ముగింపును పురస్కరించుకుని శుక్రవారం స్కూల్ డైరెక్టర్ సోని అపర్ణ ఆధ్వర్యంలో సండేస్ క్లాస్ పిల్లలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు కొమ్ము రాజు, కార్యదర్శి పోలేపాక ప్రసాద్, కోశాధికారి సీతయ్య, టీచర్స్ కొమ్ము సురేష్, కొమ్ము నిస్స, పెద్దలు, పాల్గొన్నారు.

భారత సైనికులకు సంఘీభావం



మడికొండ : మడికొండ చౌరస్తాలో ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



హసన్‌పర్తి : ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

మడికొండ: ఆపరేషన్ సిందూర్‌లో విజయం సాధించిన భారత సైనికులకు మద్దతుగా కాజీపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మడికొండ చౌరస్తాలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగ్రవాదం నశించాలి, మతో న్మాదం నశించాలని అంటూ నినాదాలు చేశారు. ర్యాలీలో నాయకులు సారంపల్లి శ్రీనివాస రెడ్డి, గుర్రం అమర్‌నాథ్, బిల్ల రవీందర్, ఎడబోయిన ప్రభాకర్, పార్టీ 46, 64వ డివిజన్ అధ్యక్షులు వస్కుల నాగరాజు, కుర్ల మోహన్, బైరి లింగమూర్తి గౌడ్, మెట్టుగుట్ట చైర్మన్ పైడిపాల రఘుచందర్, పల్లపు అర్జున్, శ్రీనివాస్, వేణు, మూల మురళి, కృష్ణారెడ్డి, బాబు, కార్తీక్, పాల్గొన్నారు.

ఆపరేషన్ సిందూర్‌కు మద్దతుగా ర్యాలీ

హసన్‌పర్తి : ఆపరేషన్ సిందూర్‌కు మద్దతుగా విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఎస్సార్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఈ ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులర్పించారు.కార్యక్రమంలో ప్రొఫెసర్ వి.వి.వి. సుధాకర్, అసోసియేట్ ప్రొఫెసర్ రాజేశ్వర్‌రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నయీంనగర్ : గ్రేటర్‌లోని 6వ డివిజన్ లష్కర్ బజార్‌లో రూ.5 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణపనులను శుక్రవారం కార్పొరేటర్ చెన్నం మధు ప్రారంభించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రోడ్డు నిర్మాణం చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో బీ ఆర్ఎస్ కార్యకర్తలు, డివిజన్ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

టీజీఏ రాష్ట్ర అధ్యక్షుడిని పరామర్శించిన హరీశ్‌రావు



యాదవ రెడ్డిని పరామర్శిస్తున్న మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

హన్మకొండ : తెలంగాణ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డిని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పరామర్శించారు. యాదవరెడ్డి తల్లి వెంకటమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం హనుమకొండలోని యాదవరెడ్డి స్వగృహానికి చేరుకుని ఆయనను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, మాజీ కమిషన్ చైర్మన్లు ఎర్రోళ్ళ శ్రీనివాస్, బండ శ్రీనివాస్, నాయకులు బీరవెల్లి భరత్ కుమార్‌రెడ్డి, బండి రజనీకుమార్, చింతల యాదగిరి, పులి రజినీకాంత్, జోరిక రమేష్, మనోజ్, బుద్ధ వెంకన్న, రామ్మూర్తి, సత్యనారాయణ, టీజీఏ నాయకులు డాక్టర్ చిరంజీవి, రవీందర్ డ్డి, సంజీవరెడ్డి, కిషన్, ప్రేమ్ సాగర్ రావు, శ్యామ్ ఉన్నారు.